పేదలకు వరం సిఎం సహాయనిధి : 'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలబడుతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఏడుగురికి లబ్ధిదారులకు రూ.16.40 లక్షల విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయిన వారికి ఆ ఇంటి పెద్దకొడుకుగా సీఎం జగన్ కొండంత అండగా నిలిస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారాన్ని మరువలేమని సిఎం సహాయనిది చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పేర్కొన్నారు. తమకు ఆరోగ్యాలు బాగలేక, వైద్యానికి అప్పులు చేసి ఖర్చులు పెట్టుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆదుకున్నారని పేర్కొన్నారు. తమకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్, ఎంతో సహకరించిన శ్రీకాంత్‌రెడ్డిలకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సిఎఎ రద్దయ్యే వరకూ పోరాటం : సిపిఎం

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-మదనపల్లి

పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) రద్దు అయ్యే వరకూ పోరాటం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు హెచ్చరించారు. సిఎఎ నిబంధనల నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బెంగళూరు బస్టాండ్ సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. మతోన్మాద బిజెపి డౌన్‌డౌన్, సిఎఎ రద్దు చేయాలని, భారత రాజ్యాంగం కాపాడు కుందాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లా డుతూ పౌరసత్వాన్ని మతపరమైన గుర్తింపుతో ముడిపెట్టడం ద్వారా రాజ్యాం గంలో పొందుపరచిన పౌరసత్వం యొక్క లౌకిక సూత్రాన్ని సిఎఎ ఉల్లంఘి స్తుందని వివరించారు. పొరుగు దేశాల నుండి వచ్చే ముస్లింల పట్ల కూడా ఈ వివక్షాపూరిత విధానాన్ని అమలు చేసేలా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ముస్లిం మూలాలు ఉన్న పౌరుల్ని కూడా లక్ష్యంగా చేసుకుంటారనే భయాం దోళనలను పెంచుతోందని వివరించారు. సిఎఎని వ్యతిరేకించిన రాష్ట్ర ప్రభు త్వాలను మినహాయించడానికి రాష్ట్రాలకు పౌరసత్వం కల్పించేందుకు అవకాశం లేకుండా నిబంధనలు రూపొందించబడ్డాయని వివరించారు. సిఎఎను ఆమో దించిన నాలుగేళ్ల తర్వాత, లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందు ఈ చట్టం నిబంధనల నోటిఫికేషన్ వెలువడటం అంటే, తమ ప్రయోజనాల కోసం సిఎఎ అమలును ఉపయోగించాలని బిజెపి కోరుకుంటుందని స్పష్టమవు తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని అమలు చేయబోదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారని, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలు కూడా సిఎఎను తీవ్రంగా వ్యతిరేకించాయని పేర్కొన్నారు. మత విద్వేషం రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని కుట్రలు పన్నుతున్న బిజెపితో రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. అధికార వైసిపి పార్టీ బిజెపితో లోపాయికారిగా అంటకాగుతున్నందే సిఎఎను వ్యతిరేకిం చలేక పోతు న్నాద టన్నారు. సిఎఎ అమలును, ఈ హానికరమైన ఈ చట్టాన్ని రద్దు చేసే వరకూ సిపిఎం పోరాడుతుందని పేర్కొన్నారు. మద్దతు తెలిపిన బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు మాట్లాడుతూ భారత రాజ్యాంగ హక్కులను హరించిన సిఎఎను అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.ప్రభాకర్‌రెడ్డి, అంజాద్, నాగరాజు, వెంకటేష్, చాన్ బాష, అశోక్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని ప్రతి అధికారి ఆచరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

భారత ఎన్నికల సంఘంచే నోటిఫికేషన్ జారీ చేసిన పిదప ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి అధికారి తప్పనిసరిగా ఆచరించాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులు, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి, వివిటి టీములలోని అధికారులు, సిబ్బంది తదితరులతో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన పిదప ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా వివిధ అంశాలలో పాటించాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎన్నికల ప్రవర్తన నియమావళి చాలా ముఖ్యమైనది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రవర్తన నియమావళి అమలు చేయడం మన అందరి బాధ్యతన్నారు. జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి రిపోర్టును రిటర్నింగ్ అధికారి ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి పంపించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోడల్ కోడ్ అతిక్రమించరాదు. మోడల్ కోడ్ ఉల్లంఘించే పరిస్థితులను ఎవరు తీసుకురాకూడదు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుందని తెలిపారు. అధికారులందరూ ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పరంగా ఎలాంటి కార్యక్రమాలలో పాల్గొనరాదన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలలోని రాజకీయ నాయకుల ఫోటోలు, వాల్ పోస్టర్లు, పత్రాలు, ఇతరత్రా ఏమైనా ఉంటే వాటన్నిటిని వెంటనే తొలగించాలన్నారు. జాతీయ నాయకులు మినహా అన్ని రాజకీయ సంబంధ విగ్రహాలకు ముసుగులు వేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏం చేయాలి ఏం చేయకూడదు అని అంశాలపై స్పష్టత కలిగించాలి. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విధులను నిర్వహించాలి. ఇందుకు సంబంధించి ఎన్నికల కమిషన్ జారీ చేసిన హ్యాండ్ బుక్కును పూర్తిగా చదివి అర్థం చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించగలుగుతారు. మండల నియోజకవర్గ పరిధిలో వివిధ రకాల మేనేజ్మెంట్ టీములలో అధికారులు, సిబ్బంది, పోలీసు శాఖ వారితో కూడా సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి విధులను నిర్వహించాలని ఎర్కొన్నారు. విసిలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

వైసిపిలో టికెట్ల టెన్షన్

- సిట్టింగులకు తప్పని కలవరం
- నేడు ఇడుపులపాయలో జగన్ ప్రకటన
- రాష్ట్ర వ్యాప్తంగా టికెట్ల ప్రకటనకు ఛాన్స్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైసిపిలో టికెట్ల టెన్షన్ నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ నేడో, రేపో ప్రకటన వెలువడనుంది. ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి తుది విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 25 లోక్‌సభ, 175 అసెంబ్లీలకు అభ్యర్థిత్వాలను ఖరారు చేయనున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 విడతలుగా పలు అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లకు అభ్యర్థులను ఖరారు చేసిన సంగతి తెలిసిందే. మిగిలిన సీట్లకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. శనివారం ఇడుపులపాయకు చేరుకుని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లకు అభ్యర్థిత్వాల పేర్లను ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. తుది కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలోని 13 అసెంబ్లీ స్థానాల్లో రాజంపేట సమన్వయకర్తను మినహా మిగిలిన 12 అసెంబ్లీ, రెండు పార్లమెంట్‌స్థానాలకు సమన్వయకర్తలను ప్రకటించాల్సి ఉన్న సంగతి తెలిసిందే. కడప, అన్నమయ్య జిల్లాలోని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు గుబులు పట్టుకుంది. రాజంపేట అభ్యర్థిత్వాన్ని మార్చిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో ఏఏ స్థానాలకు ఎవరి పేర్లు గల్లతు కానున్నాయి. ఎవరి పేర్లు పదిలంగా ఉండే అవకాశం ఉందనే ఆందోళన నెలకొంది. రాష్ట్రంలోని పెండింగ్ ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు సైతం అభ్యర్థిత్వాలను దాదాపుగా ఖరారు చేసే అవకాశం ఉంది.

ఏప్రిల్ 16 నుంచి కోదండరాముడి బ్రహ్మోత్సవాలు

- 22న కల్యాణోత్సవం
- ఏర్పాట్లు పరిశీలన
- టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 16 నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం పేర్కొన్నారు. శుక్రవారం బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్16న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 22న శ్రీ కోదండరాముడి కల్యాణం కమనీయంగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు, కల్యాణానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నెల రోజుల ముందే టిటిడి ఈ పనులను ప్రారంభించిందని తెలిపారు. కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన గ్యాలరీలు, భక్తులను అనుమతించాల్సిన విధానం, తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీపై సమీక్షించామన్నారు. గ్యాలరీల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ సారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కల్యాణ వేదిక అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించేలా నిర్వహిస్తామన్నారు. భక్తులం దరికీ ముత్యాల తలంబ్రాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయనతో పాటు టిటిడి చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ గుణభూషణరెడ్డి, డిప్యూటీ ఇఒలు, నటేష్‌బాబు, ప్రశాంతి, అదనపు అరోగ్యాధికారి డాక్టర్ సునీల్ ఉన్నారు.

ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న జెఇఒ వీరబ్రహ్మం

సిఫార్సు బదిలీలు రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఉద్యమాల ద్వారా సాధించుకున్న బదిలీల కౌన్సెలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ దుర్మార్గమైన దొడ్డిదారి సిఫార్సు బదిలీలను రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బదిలీలను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం డిఇఒ క్యాంపు కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ బదిలీలను రద్దు చేయా లని, సిఫార్సు బదిలీల పర్వంలో రూ.కోట్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని ఉద్ధరిస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్న ప్రభుత్వం, విద్యా శాఖ ఉన్నతాధికారులు నగదు బది లీలు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశా రు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, నాయకులు నాగేంద్ర, వినోద్ కుమార్, పాపయ్య, నరసింహారావు, శివ కుమార్, రామచంద్ర, మాధవ మూర్తి పాల్గొన్నారు.

కో-ఆర్డినేటర్‌ను తొలగించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లాలో ఓపెన్ స్కూల్ విద్యార్థులను ఉత్తీర్ణులు చేస్తామంటూ ఒక్కో విద్యార్థి నుంచి రూ.12 నుంచి రూ.15 వేల వరకు వసూళ్లకు పాల్పడుతూ రూ.1000 నుండి రూ.2000 వరకు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామంటూ అవినీతిని ప్రోత్సహిస్తున్న ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్‌ను వెంటనే విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం ఐటిఐ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 18వ తేదీ నుంచి జరుగునున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలలో ప్రయివేటు విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి నగదు వసూలు చేస్తున్నారని విమర్శించారు. హాల్ టికెట్లు ఇవ్వాలన్నా డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరాజు పట్టణంలో పరీక్ష కేంద్రాలలో కాకుండా ప్రయివేట్ కళాశాలలో కోడూరు, రాజంపేట ఇతర ప్రాంతాలకు చెందిన కో-ఆర్డినేటర్లతో రహస్యంగా సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. దీని వెనక ఆంతర్యం ఏమిటో తెలియజేయాలని ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరంలో రాజంపేట, రైల్వే కోడూరు మండలాలకు సంబంధించి సుమారు వెయ్యి మందికి పైగా మూడు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారని, రెండు రోజుల క్రితం హాల్ టికెట్లు వచ్చాయన్నారు. ప్రయివేటు విద్యా సంస్థలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని, ఎటువంటి షరతులు లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని, వసూళ్లకు పాల్పడిన జిల్లా కోఆర్డినేటర్‌పై డిఇఒ వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు గౌరీ శంకర్, చెంగయ్య, సుమంత్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-పీలేరు

ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పంచాయతీ రాజ్ అభివృద్ధి మండలి సభ్యులు డాక్టర్ షేక్ హబీబ్ బాష తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని కామాటంవారిపల్లి, అయ్యప్పరెడ్డి కాలనీ, బిలాల్ మసీదు, బోదేషావలి దర్గా మొదలగ ప్రాంతాల్లో వైసిపి శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలంటూ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. రోజుకో వినూత్న పద్ధతిలో వైసిపి గెలుపునకు హబీబ్ తన వంతు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు హరితా పెద్దోడు, వెంకటాచలపతి, వార్డు సభ్యులు పరమేష్, పిక్కా రమణ, ఆబిద్, ఏఎంసీ డైరెక్టర్ మునీర్, నాయకులు జీలాని, పవన్, నాగరాజ, భాస్కర్, దేవేంద్ర, రమణ, షారూ, ముస్తాక్, నిజాం, జెట్టి మణి, సయ్యద్ బాష, మౌల, షాజహాన్, హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంబిఎ ఫలితాల్లో 'సాయి' విద్యార్థుల హవా

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ మొదటి సంవత్సరం సెమిస్టర్ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో మరోసారి ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎం.చిన్నారి శ్రీ 83.75 శాతంతో మొదటి ర్యాంకు, పఠాన్ సుహాన 83.37 శాతంతో రెండవ ర్యాంకు, వి.భార్గవి 82 శాతంతో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను, ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, అధ్యాపకులు అభినందించారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి : 'సిటు'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న లైన్‌మెన్ కె.రెడ్డెప్పరెడ్డి మీద దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం లైన్‌మెన్ రెడ్డెప్పరెడ్డి తన విధి నిర్వహణలో భాగంగా ఎన్‌జిఒ కాలనీలో విద్యుత్ గృహ వినియోగదారుల నుండి పెండింగ్ బకాయిలు వసూలు చేస్తున్న క్రమంలో ఆదినారాయణరెడ్డి అనే వ్యక్తి తన ఇంటికి వాడిన 2 నెలల కరెంట్ పెండింగ్ బకాయి చెల్లించాలని అడిగారని తెలిపారు. నన్నే అడుగుతావా అంటూ అసభ్య పదజాలంతో తిడుతూ లైన్‌మెన్ రెడ్డెప్పరెడ్డిని ఇష్టానుసారం చేయి చేసుకుని కొట్టారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో పైస్థాయి అధికారుల ఆదేశాలు ప్రకారం పని చేస్తున్న రెడ్డెప్పరెడ్డిని కొట్టి దూశించిన ఆదినారాయణ రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపాలని సిఐటియు అన్నమయ్య జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ విద్యుత్‌ను వాడుకొని బకాయిలు సకాలంలో చెల్లించకుండా ఉండడమే గాక తన విధికి ఆటంకపరిచి గాయపరిచి బెదిరించిన ఆదినారాయణరెడ్డిని కఠినంగా శిక్షించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. పలుకుబడి కలిగిన వారు బాధ్యతగా లేనందున విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు రక్షణ లేదని తెలిపారు. ఈ కారనంగానే గతంలో అనేక దాడులు జరిగాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే విద్యుత్ ఉద్యోగులకు రక్షణ కల్పించాలంటే దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షాన రెడ్డెప్పరెడ్డికి న్యాయం జరిగేదాకా న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ చంద్రశేఖర్, కోశాధికారి టి.హరిశర్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామాంజులు

పకడ్బందీగా 'పది' పరీక్షలు : డిఇఒ



మాట్లాడుతున్న డిఇఒ శివప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ఈ నెల 18వ తేదీ నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా విద్యా శాఖ అధికారి యు.శివ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 492 పాటశాలలు ఉన్నయన్నారు. ఎయిడెడ్ 5, ఎపిఎంఎస్ 17, ఎపిఆర్ఎస్ 6, ఎఎస్‌హెచ్‌ఆర్ఎం 1, బిసి వెల్ఫేర్ 4, ప్రభుత్వ తొమిది కెజిబివి 22, ఎంపీఎల్ 5, ప్రయి వేట్ 190, స్కూల్ వెల్ఫేర్ 11, ట్రైబల్ వెల్ఫేర్ 8, జడ్‌పి 214 పాఠశాలలు ఉన్నాయన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.45 నిమిషాల వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 25,522 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు 22,466, బాలురు 11,254, బాలికలు 11,212, ఒక్కసారి ఫెయిలైన విద్యార్థులు 3,056, బాలురు 1749, బాలికలు 1307 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు. 129 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎ కేటగిరి 58, బి కేటగిరి 55, సి కేటగిరి 16 సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. చీఫ్ సూపర్ సూపరింటెండెంట్ ఆఫీసర్లు 129, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు 129, రూట్ ఆఫీసర్లు 10, ఫ్లేయింగ్ స్క్వాడ్ ఆరు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇటీవల కాలంలో కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్ష జరిగే సమయంలో ఉదయం, మధ్యాహ్నం ఆర్టీసీ బస్సును సౌకర్యాలు, విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి సెంటర్‌లో ఎఎన్ఎం అందుబాటులో ఉంటారని, తాగనీరు, మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిరాక్స్ సెంటర్లను కూడా మూసివేస్తున్నామన్నారు. మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రానికి తీసుకురాకూడదని తెలిపారు. విద్యార్థులు టివిలు, సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సెంటర్లోకి విద్యార్థులు 30 నిమిషాలు ముందుగానే హాజరు కావాలిన్నారు. విద్యార్థులకు ప్రతి సెంటర్లో కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాసి జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపడానికి అందరూ సహకరించాలన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. పదవ తరగతిలో 982 మంది, ఇంటర్‌లో1950 మంది పరీక్ష రాస్తున్నారు 10వ తరగతికి 5 సెంటర్లు, ఇంటర్‌కు 11 సెంటర్లలో జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఎడి ప్రసాద్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : డిఎస్ఒ

మాట్లాడుతున్న డిఎస్ఒ రఘురాం

ప్రజాశక్తి-రాయచోటి

వినియోగదారులు చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని డిఎస్ఒ రఘురాం పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగాగా శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఎస్ఒ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్ఒ రఘురాం మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఉపయోగించే ప్రతి వస్తువుపైన చట్టపరమైన హక్కును ప్రభుత్వం కల్పించిందని వినియోగదారులు తమ హక్కుల పట్ల ఎప్పటికప్పుడూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. చాలా మంది చట్టాలపై అవగాహన వున్నా ఆచరణలో పెట్టకపోవడం వల్ల చాలా వరకు మోసపోతున్నారని, ఇది కేవలం వినియోగదారుడి నిర్లక్ష్యం అన్నారు. అవగాహన లోపం వల్ల ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ చట్టాలపై కొంత వరకైనా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం వ్యాపారం విస్తృతం అవుతున్న నేపథ్యంలో చాలా వరకు మోసం కూడా జరుగుతుందని ఇలాంటి సమయంలో వినియోగదారులుగా మనమే జాగ్రత్త పడాలని పేర్కొన్నారు. మొదటగా బాధ్యతలను గుర్తుంచుకొని మీ హక్కును సాధించుకొని, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. ప్రజలను చైతన్య పరచడంలో విద్యార్థులు, మీడియా ప్రముఖ పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎరువులు, పురుగు మందులు తదితరాల కొనుగోళ్ల సమయంలో బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ వ్యాపారి వద్ద ఏదోక వస్తువు కొనాల్సిన అవసరం ఉంటుందని మనం కొనే వస్తువు యొక్క స్థితిని గమనించడం మన బాధ్యతని పేర్కొన్నారు. వస్తువు తయారీ తేదీ, గడువు ముగింపు తేదీ, వస్తువు నాణ్యత ప్రమాణాలు, రుచి, వాసన తదితర వస్తువు యొక్క స్థితిని గమనించాలని తెలిపారు. ఎవరైనా ఎంఆర్‌పి రేటుకంటే అధిక ధరకు వస్తువును అమ్మితే వెంటనే కన్స్యూమర్ ఫోరమ్‌కు ఒక్క కాల్ చేస్తే వస్తువు అమ్మకంలో ఎలాంటి మోసాన్ని అయినా అరికట్టవచ్చని పేర్కొన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థల్లో విపరీతమైన దోపిడీ జరుగుతుందని, వినియోగదారులు సాధారణ వస్తువులతో పాటు, ఆహార వస్తువుల విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాజంలో మన హక్కులను కాపాడుకోవడం మన ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఎం శ్రీరామమూర్తి, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పౌర సరఫరాల డీలర్లు, కన్సుమర్ వాలంటరీ ఆర్గనైజర్స్, హెూల్ సేల్, రిటైల్ కిరాణా మర్చంట్లు, తదితరులు పాల్గొన్నారు.

'మిట్స్'లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఇ) వారి ఇంటెలెక్చుల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేయనున్నట్లు కలశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ అడిషనల్ డెవలప్మెంట్ కమీషనర్ డి.చంద్ర శేఖర్ విచ్చేయనునట్లు పేర్కొన్నారు. ఎంఎస్ ఎంఇలకు మేథోసంపత్తి హక్కుల (ఐపిఆర్)పై ఇంటరాక్టివ్ సెమినార్లు, వర్క్ షాప్‌లను నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించడం ఈ సెంటర్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కేంద్రం ఇంటెలెక్చల్ ప్రాపర్టీ రైట్స్ ద్వారా ఎంఎస్ ఎంఇల ఆలోచనలు, వ్యాపార వ్యూహాలను రక్షించడంలో సహాయపడుతుందని తెలిపాఉఉ. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సాంకేతికత అప్-గ్రేడేషన్, పోటీతత్వాన్ని పెంపొందించడంలో, ఎంఎస్ఎంఇల ద్వారా మేథో సంపత్తి హక్కుల సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించడంలో ఈ కేంద్రము సహాయం చేస్తుందని పేర్కొన్నారు. కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ అడ్వైసర్ డాక్టర్ తులసీరామ్ నాయుడు కలశాల తరుపున డి.చంద్ర శేఖర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.

వివరాలు తెలుపుతున్న తులసీరాంనాయుడు

రంజాన్ వేళలు

ఇఫ్తార్	షహారీ
శనివారం (సా)	ఆదివారం (ఉ)
6.30	5.07

తాత్కాలిక మట్టి రోడ్డు వేస్తున్న కూలీలు

రూ.1.50 లక్షలతో మట్టి రోడ్డు పనులు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని డి.రాచపల్లి పంచాయతీ వంగిమళ్ళ కస్పా సమీపంలో గంగనేరువాగులో గతంలో కురిసిన వర్షాలకు కాజ్‌వే తెగిపోవడంతో తాత్కాలికంగా రూ.1.50 లక్షలతో మట్టి రోడ్డు పనులు చేపట్టారు. వంగిమళ్ళ సర్పంచ్ సరస్వతమ్మ తనయుడు వైసిపి నాయకుడు పారిశ్రామికవేత్త మధుసూదన్‌రెడ్డి, డి.రాచపల్లి సర్పంచ్ నాగులమ్మ తనయుడు రవికుమార్, మాజీ ఎంపిటిసి జైచంద్రరెడ్డి, ఎంపిటిసి నాగులయ్య, బాబు రాజేంద్రప్రసాద్, వెంకట కృష్ణారెడ్డి, అహ్మద్‌బాషా, సలీం, కుద్దూస్, వీళ్ళందరూ కలిసికట్టుగా ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి మట్టి రోడ్డు పనులు మంజూరు చేయించారు. తాత్కాలికంగా మట్టిరోడ్డు పనులు చేపట్టినందుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మిస్తే మండలం నుంచి వాహనాలు మూడు గ్రామాల మీదుగా హైవేపై కడపకు పోవచ్చునని ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల వినతి మేరకు ఆలోచించి ఉన్నతాధికారులతో అధికారులతో చర్చించి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు.

అక్రమ సస్పెన్షన్‌పై హైకోర్టు స్టే

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని హెచ్ఎంఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల యాజమాన్యం తనపై అక్రమ సస్పెన్షన్ విధించడంపై హైకోర్టులో స్టే విధించారని కరస్పాండెంట్ కెఎండి.దేవసుందరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో నియామక ప్రక్రియ చేపట్టామని అన్నారు. ఆ సమయంలో తనపై యాజమాన్యం ఎలాంటి కారణాలు లేకుండా అక్రమంగా సస్పెన్షన్ చేసినట్లు తనకు ఫిబ్రవరి 26న నోటీసు అందించారని అన్నారు. అనం తరం మార్చి 12న సస్పెన్షన్‌పై తాను హైకోర్టుకు వెళ్లడంతో స్టే విధించారని తెలిపారు.

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఇవిఎంలపై అవగాహన కల్పిస్తున్న సెక్టార్ అధికారి

త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పా ట్లను సంసిద్ధం చేస్తున్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సెక్టార్ అధికారి, ఎంఇఒ-2 నారాయణ సెక్టార్-32కు సంబంధించిన బూత్ స్థాయి అధికారులకు ఇవిఎంల విని యోగం, వాటి పనితీరుపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వ హణలో బూత్‌స్థాయి అధికారులు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణ, తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయడం వంటి విధులను ప్రధానంగా చేపట్టవలసి ఉంటుందన్నారు. ఇవిఎంల వినియోగంపై వారికి మాక్ డ్రిల్‌ను నిర్వహించి అవగాహన కల్పించిన్నట్లు తెలిపారు. ఓటర్లకు ఓటింగ్ సరళిపై వీరు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పోలీస్ అధికారులు నిర్వహిస్తారని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వీరు ఓటర్లను ప్రోత్సహించా లన్నారు కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివరామకృష్ణయ్య, పంచాయతీ కార్య దర్శులు, విఆర్ఒలు, సచివాలయ ఉద్యోగులు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి లాక్రోస్ పోటీలకు అన్వర్‌బాషా

అన్వర్ బాషాను అభినందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

ప్రజాశక్తి-ములకలచెరువు

జాతీయ స్థాయి లాక్రోస్ పోటీలకు నాయనవారిపల్లెకు చెందిన షేక్ అన్వర్‌బాషా ఎంపికయ్యారు. ఇటీవల మార్చి 9, 10 తేదీల్లో సింగరాయ కొండలో జరిగిన ఎపి తొలి లాక్రోస్ మెన్ అండ్ మెన్ ఛాంపియన్‌షిప్‌లో నాయిని వారిపల్లికి చెందిన షేక్ అన్వర్‌బాషా క్రీడలో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి పోటీలకు ఎంపికైనట్లు లాక్రోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌డి.ప్రసాద్ తెలిపారు. ఈ టోర్న మెంట్‌లో వివిధ జిల్లాల నుంచి పదిజట్లు పాల్గొన్నాయని పేర్కొన్నారు. ఇందులో అన్నమ య్య జిల్లాకు చెందిన జట్టు విజయం కేతనం ఎగురువేసిందని అన్నారు. ఆగ్రాలో ఈనెల 29, 30 ,31 తేదీలలో జరిగే జాతీయస్థాయి పోటీలలో అన్వర్‌బాషా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ క్రీడాకారున్ని జిల్లా కార్యదర్శి షేక్ షాహిదా, రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అభినందించారు. ఈ క్రీడాకారుడుని దాతలు ఆర్థికంగా సహా యం అందించాలని కోరారు.

టిబి వ్యాధికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-నందలూరు

టిబి వ్యాధికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు వారికి మందులు కూడా ఉచితంగా అందిస్తున్నట్లు రాజంపేట టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్‌కమల్ పేర్కొన్నారు. పొత్తపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టిబి వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలు పైబడి దగ్గు, రాత్రి పూట జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగడం, ఇలాంటి లక్షణాలు వున్నవారు నందలూరు ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా పరీక్ష చేసి వ్యాధి నిధారణ అయితే ఉచితంగా ఆరు నెలలు ఆశ వర్కర్ పర్యవేక్షణలో లో మందులు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్ఒ వెంకట నారాయణ, టిబి సూపెర్వైజర్ జయప్రకాశ్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కో-ర్డినేటర్ చెన్నారెడ్డి, ల్యాబ్ సూపర్వైజర్ మల్లికార్జున, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-గాలివీడు

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరిగాయిజ మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారంతో ముగిశాయి. ఎంట్రన్స్ పరీక్షల కోసం విద్యార్థులకు సిద్ధ పపడుతున్నారు.

మహారాజశ్రీ రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జీ వారి కోర్టులో

G.O.P.No. 3/2024

మద్దిరేవుల ఉవేశ్వర్‌రెడ్డి, మైనర్ రెప్రజెంటెడ్ బై గార్డియన్, తండ్రి మద్దిరేవుల ఈశ్వర్‌రెడ్డి, S/o నాగిరెడ్డి, హిందు, వయస్సు 45సం॥లు, సాకిన్ డోర్‌నెం.8/78, చెన్నముక్కపల్లె గ్రామం, రాయచోటి (మం).

...పిటిషనరు

Vs

Nil. ...రెస్పాండెంటు

నోటీసు ప్రకటన

పై నెంబరు దావాలో పిటిషనరు మైనరు అయినందున గార్డియన్‌గా తండ్రి వుంటూ పిటిషను షెడ్యూలు ఆస్తిని చదువుల కొరకు అమ్ముకొనుటకు గాను పర్మిషను పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో 26.3.24 తేదీన ఉదయం 10.30 గం॥లకు ఖుద్దున గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై ఎవ్వరికైనా వున్న యెడల ఆక్షేపణలు తెల్పుకోవలయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెల్పుచున్నారు.

షెడ్యూలు

రాయచోటి మండలం మరియు గ్రామం, చెన్నముక్కపల్లె గ్రామమునకు చెందిన నెంబరు వారి వివరం.
S.No.69/3 య.2.68 సెంట్లు పైకి య.0.67 సెంట్లు పైకి 416.66 చ॥గ॥లు ఇందు చెక్కుబంది.
తూ॥ 18 అడుగులు వెడల్పు రస్తా, ప॥ మద్దిరేవుల తిమ్మారెడ్డికి అమ్మిన జాగా ఉ॥ S.No.69/3 నెంబరు గల జాగా, దక్షిణం. సంగీత జాగా యీ మధ్య తూ॥ప॥ 50 అడుగులు ఉ॥ద॥ 75 అడుగులు జాగా వుంది.

ఆర్.వీరభద్రయ్య
పిటిషనరు పరం అడ్వకేటు,
రాయచోటి. సెల్: 9441794038.

పేరు మార్పు

కడప బాబయ్య అను నేను నా పేరు మార్చుకుంటున్నాను. మా ఇంటి నెంబర్ 26, నల్లగుట్టపల్లి, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నివాసం ఉంటున్నాను. నేను ఇప్పటి వరకు కడప బాబయ్య (పాత పేరు)గా వాడుకలో ఉన్న నా పేరును కడప అబ్దుల్లా (కొత్త పేరు)గా మార్చుకున్నాను. ఇకనుండి నా పేరు కడప అబ్దుల్లా గమనించగలరు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మీనరసమ్మ

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని ఎంపిపి లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సూర్యనారాయణ, థామస్ ఆధ్వర్యంలో ఎంపిపి లక్ష్మీ నరసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్‌పిటిసి రామచంద్రయ్యయాదవ్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు అరుణ్‌కుమార్‌రెడ్డిలను సభా వేదికపై ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. తహ శీల్దార్ కార్యాలయం నుంచి జూనియర్ అసిస్టెంట్ ఖలీద్ మాట్లాడుతూ రైతులకు ఏ ఇబ్బంది లేకుండా సకాలంలో పనులు చేస్తున్నామని మండ లంలో రెండువేలు గృహాలు మంజూరయ్యాయని, విఆర్ఒ చేత రిజిస్ట్రేషన్ ప్రక్రియ శరవేగంగా చేపిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ సూర్యనారా మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నిక పూర్తయిన తర్వాత ప్రతి మూడు నెలలకు ఒక్క సారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి వచ్చినవారు ప్రతి శాఖకు చెందిన వారు మూడు రోజులు ముందే నివేదిక సమర్పించాలని తెలిపారు. మూడు సర్వసభ సమావేశానికి హాజరుకాని ఎంపిటిసిలపై రాజ్యాంగ బద్ధంగా వారి పదవి నుంచి తొలగి స్తామని వెల్లడిం చారు. విద్యుత్ శాఖ ఎఇ గిరిధర్ మాట్లాడుతూ తొమ్మిది కోట్ల వ్యయంతో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నామని తెలిపారు. జగనన్న ఇళ్ల నిర్మాణం పూర్తయిన వారికి ఉచితంగా విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎంఇఒ రెడ్డిశేఖర్ మాట్లా డుతూ గత సర్వసభ సమావేశానికి ఇప్పటికి వరకు మూడు నెలలుగాను ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 528 ట్యాబులు ఇచ్చామని తెలిపారు. 2024-2025గాను ప్రయివేట్ పాఠశాలలో 25 శాతం ఒకటో తరగతి ఉచిత ప్రవేశాలు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధిహామీ అధికారి మంజుల, ఇఒపిఆర్‌డి అశ్విని, మండలం ప్రత్యేక ఆహ్వానితుడు అరుణ్‌కుమార్‌రెడ్డి, హౌసింగ్ ఎఇ లావణ్య, కానిస్టేబుల్ శేఖర, ఎంపిటిసిలు సుబ్బయ్యనాయుడు, రామసు బ్బారెడ్డి, ఆనిగాని రమాదేవి, జయరాంరెడ్డి, బాలకృష్ణ, బడికా యలపల్లి సర్పంచ్ ఆదెప్ప గౌడ్, వైస్ ఎంపిపి ఖాదర్‌వలీ, ఎంపిడిఒ ఎఒ థామస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యా సామగ్రి అందిస్తున్న సర్పంచ్, ఎంఇఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఇఒ పద్మావతి పేర్కొన్నారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం పరీక్షా సామగ్రిని రాచవేటివారిపల్లి సర్పంచ్ సుబ్రమణ్యం(మధు), రాచవేటివారిపల్లి సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. మండలంలోని రెడ్డివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఇఒ పద్మావతి, రెడ్డి వారిపల్లి సర్పంచ్ రెడ్డమ్మ, నరేంద్రరెడ్డి, పాఠశాల హెచ్ఎంలు, స్థానిక ఉపాధ్యాయులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాయనున్న 150 మంది విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పరీక్షా సామగ్రిని అందించినట్లు తెలిపారు. గతంలో పాఠ శాలలకు వెళ్లి చదువుకోవాలంటే కాలినడకన కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి ఉండేదని, పాఠశాలల్లో కూడా సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతూ చదుకునే వారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశా లలను బలోపేతం చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పథకం ద్వారా పాఠశాల రూపురేఖలను సమూలంగా మార్చారని అన్నారు. పాఠశాలలను ఆధునీకరించి, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను పాఠశాలల్లో అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించే మండల విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందిస్తానని హామీ ఇస్తూ, విద్యార్థులను పరీక్షలు బాగా రాయాలని ప్రోత్సహించారు. పరీక్షలంటే భయపడవలసిన అవసరం లేదని మనం ఇదివరకు చదువుకున్న విషయాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని చదు వుకుంటే, పరీక్షలకు పూర్తి స్థాయిలో సంసిద్ధులవుతామని తెలి పారు. కార్యక్రమంలో ఎంఇఒ పద్మావతి, హెచ్ఎంలు రమేష్, సత్యనా రాయణమూర్తి, ఉపాధ్యాయులు జయరామిరెడ్డి, వెంకటరమణ రెడ్డి, జయ రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారప్ప, సచివాలయ ఉద్యోగులు జోష్ణ, మణికంఠ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** ఈనెల 18 నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఇఒలు చక్రేనాయక్, వెంకటసుబ్బయ్యలు పేర్కొన్నారు. స్థానిక ఎపి మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని కష్టపడి బాగా మంచి ఫలితాలు సాధించి మంచి జూనియర్ కాలేజీల్లో చేరి ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఎలాంటి భయం లేకుండా మానసికంగా ఇబ్బందులు పడకుండా ఆరోగ్యకరంగా ఉంటూ పరీక్షకు హాజరు కావాలన్నారు. మంచి ఫలితాలు సాధించినప్పుడు ఆ పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఎపి మోడల్ స్కూల్లో ఆరో తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని మంచి సృజనాత్మకమైన విద్యను ఉపాధ్యా యులు అందించాలన్నాంకార్యక్రమంలో ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న ఎంఇఒ

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : 'కొరముట్ల'

ప్రజాశక్తి-పుల్లంపేట

మహిళలకు చెక్కును అందిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ సభా భవనంలో శుక్రవారం వైఎస్ఆర్ చేయూత నాలుగో విడతకు సంబంధించి రూ.2.63 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయడమే వైసిపి ప్రభు త్వ ధ్యేయమని, మహిళలకు సంబంధించి అనేక పథకాలు సిఎం జగన్ తీసుకవచ్చారని అన్నారు. వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, ఇబిసి నేస్తం వంటి పథకాలతో మహిళలకు ఆర్థికంగా చేదోడు ఉన్నారని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి సిఎంగా గెలిపిస్తే ఇలాంటి మరెన్నో పథకాలు మహిళ ఖాతాల్లోకి జమవుతాయని అన్నారు. ఇలాంటి అత్యుత్తమ సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని తెలిపారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జడ్‌పిటిసి గీతారామనాదం, దలవాయిపల్లి మాజీ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, నలినిరెడ్డి, తహశీల్దార్ వెంకటనారాయణ, ఆర్ఐ నవీన్‌కుమార్, డ్వాక్రా ఏరియా కో-ఆర్డినేటర్ నిరంజన్, ఎంపిడిఒ నరసింహ మూర్తి పాల్గొన్నారు.

పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

సుండుపల్లి : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న వెంకటలక్షుమమ్మ

ప్రజాశక్తి-కలికిరి

పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిపిడిఒ భారతి ఆధ్వర్యంలో కలికిరి ఎంఆర్‌సి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం తినడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఏరియా కో-ఆర్డినేటర్ రూతు మాట్లాడుతూ కొర్రలు, సజ్జలు, సాములు, రాగులు ఇలాంటి చిరుధాన్యాలు మనిషి ఆరోగ్యానికి జబ్బులు రాకుండా ఉండడానికి తోడ్పడతాయని అన్నారు. ఎంఇఒ మాటా డుతూ ఇప్పుడు కుటుంబాలు కలిసి ఉండకపోవడం, మనకు సలహాలు ఇచ్చే పెద్దవారు లేక ఆరోగ్యం గురించి చెప్పే వారు లేక అందరూ ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోలేకపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కరీముల్లా, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్ మాధవి, ఎసి చంద్రకళ, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, చిన్న పిల్లల తల్లులు, సంఘమిత్రాలు ఎం ఎస్‌కె మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** చిరుధాన్యాల విశిష్టత గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ టిపి సౌభాగ్యమ్మ అన్నారు. రైల్వేకోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల బుడుగుంటపల్లి సెక్టార్ లోని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఒ సౌభాగ్యమ్మ, సెక్టార్ సూపర్వైజర్ రత్నమ్మ, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలలో భాగమైన పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాల విశిష్టత వాటి ప్రయోజనాల, తల్లిపాల విశిష్టతను గురించి పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణ గురించి అవగాహన కల్పించారు. **సుండుపల్లి:** మండలంలోని టిఈడిగపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషక పక్వాడ అవగాహన పైన ఐసిడిసి సూపర్వైజర్ వెంకటలక్షుమమ్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పోష్టకాహారం తప్పక తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల్లో పోషకాలు మెండుగా ఉంటాయని చెప్పారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తుందని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ఇంద్రావతి, అంగన్వాడీ కార్యకర్తలు, బండి శ్రీదేవి, సాయితేజ, హేమలత పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రంలో రూ.4.65 కోట్ల వ్యయం తో నిర్మించిన 30 పడకల సామాజిక వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తనను ఒక కుటుంబ సభ్యునిగా నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినందుకే తాను జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. 30 పడకల సామాజిక వైద్యశాల ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలో అందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేదరికాన్ని నిర్మూలించాలనే తపనతో కృషి చేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తూ భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వైసిపిని దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ గమనించి భావితరాల భవిష్యత్తు కోసం అభివృద్ధితో పని చేస్తున్న అభివృద్ధి కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రిని, వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం వైఎస్ఆర్ చేయూత పథకం నాలుగో విడతలో భాగంగా 13,967 మంది లబ్ధిదారులకు రూ.26.19కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. మల్లయ్యకొండ మల్లికార్జునస్వామికి సేవకు లుగా చరిత్రను చాటింపు చేసే మల్లయ్య దారులకు ఒక్కొక్కరికి ప్రతినెల రెండు వేలు గౌరవ వేతనంగా శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చెక్కులను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో మరో మారు వైసిపిని ఆదరించాలని కోరారు. కార్యక్ర మంలో బిసిహెచ్ఎస్ డేవిడ్ సుకు మార్, మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య, కాంట్రా క్టర్ నాగేంద్ర, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మెడికల్ షాప్ నారాయణ రెడ్డి, రామ్మూర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితుల చిన్‌రెడ్డి, సర్పంచ్ నీలోఫర్, ఎంపిపి అనసూ యమ్మ, సింగల్ విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జయచంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

తంబళ్లపల్లి అభివృద్ధే లక్ష్యం :'దాసిరిపల్లి'

ప్రజాశక్తి-ములకలచెరువు

తంబళ్లపల్లె అభివృద్ధే నా లక్ష్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసిరి పల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పిటిఎం మండలం, బూర్లపల్లి, పోతుపేట, అంకిరెడ్డిపల్లి పంచాయతీల్లో ఆయన పర్యటించారు. టిడిపి చేపట్టిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తే ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా వైసిపి పాలనలో భూకబ్జాలు, దౌర్జన్యాలు, అధికమయ్యాయని ఆరోపించారు. అనంతరం వైసిపి, కాంగ్రెస్ పార్టీలో నుంచి పలువురు జయచంద్రరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి జయచంద్ర రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

టిడిపిని ఆదరించండి

పెద్దమండ్యం : నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రారెడ్డిని ఆదరించి గెలిపించాని ఆయన సోదరుడు శంకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని బండ్రేవు, చదివేవాండ్లపల్లి, పెద్దమండ్యం, పాపేపల్లి గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లపల్లి వేణుగోపాల్‌రెడ్డి ,తెలుగు యువత అధ్యక్షులు గంగాధర్, రైతు అధ్యక్షులు మహేశ్వర, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, బాషా, చల్లపల్లి పవన్‌కుమార్ రెడ్డి, బూత్ ఇన్‌ఛార్జి పవన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి : జడ్జి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లి జెసిజె కోర్టులో శనివారం నిర్వహించబోయే లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, ఇన్‌ఛార్జి జడ్జి ఐ.ప్రవీణ్‌కుమార్ సూచించారు. స్థానిక జెసిజె కోర్టులో తంబళ్లపల్లె, పెద్దమండ్యం, ములకలచెరువు, పిటిఎం మండలాల పోలీసు, సెబ్ సిబ్బంది, అడ్వకేట్లతో సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్ ఉపయోగాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్య పరచాలన్నారు.

వైభవంగా మల్లేశ్వర స్వామి మహోత్సవం

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని కలిచర్ల రెవిన్యూ గ్రామ పరిధిలో గుర్రంవాండ్లపల్లి పంచాయతీ బతినివారిపల్లె వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి మహోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారిని వివిధ పుష్పలతో అలంకరించారు. అనంతరం కల్యాణోత్సవం ఘనంగా జరిపించారు. భక్తులు బాణసంచా వేడుకలతో పిల్లనగ్రోవిలతో, కోలాటాలు, చెక్కభజనలతో, విద్యుత్ కాంతుల మధ్య చాందిని బండ్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత వీరభద్రస్వామి, ఎంపిపి పూర్ణచంద్ర, రమేష్, ఎమ్మెల్యే పిఎ హేమంత్, సర్పంచ్‌లు సుధాకర్, విశ్వ నాథ, బాషా, ఎంపిటిసి బోడం రవితేజ, బోనాల మధుకర్ ఆచారి పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని కలిచర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో వెలసిన మౌలాకా పహాడలో శుక్రవారం మౌలాకపహాడ్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ అరిఫుల్లా హుసేని ఆధ్వర్యంలో 205 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. గత నెల 29న శ్రీ వెంకటేశ్వర అరవింద్ ఆస్పత్రి సహకారంతో నిరుపేదలకు ఉచిత విద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో శస్త్రచికిత్సలు నిర్వహించి వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మౌళక పహాడ్ వెలిఫేర్ సొసైటీ సభ్యులు, అమీర్ బాషా, భాకి ఉల్లాఖాన్, గౌస్ సాహెబ్, ఆమీన్ పీరు, మూషిరు పాల్గొన్నారు.

నలుగురిపై బైండోవర్

చిన్నమండెం : మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో నలుగురిని తహశీల్దార్ సమక్షంలో బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని సూచించారు. ఎన్నికల దృష్ట్యా ఎటవంటి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

వేలం పాట ఆదాయం రూ.2.06 లక్షలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలో నిరుపయోగంగా ఉన్న వస్తువులకు శుక్రవారం వేలంపాట నిర్వహించడం ద్వారా పంచాయతీకి రూ.2.06 లక్షలు ఆదాయం వచ్చినట్లు కమిషనర్ పి.ఆర్.మనోహర్, ఎఇ రాజేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆదాయ వనరులు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే వారపు సంత, బస్టాండ్ వేలంపాటల ద్వారా ఆదాయం వచ్చిందన్నారు. నగర పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు.

'అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే రాజంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి విజయకేతనం ఎగరవేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు 27వ వార్డు కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ విద్యార్థి దశ నుంచే టిఎన్ఎస్ఎఫ్ నాయకులుగా తన రాజకీయ ప్రస్థానం మొదలైందన్నారు. 2012లో కాంగ్రెస్ పార్టీ రాజంపేట అసెంబ్లీ ఉపాధ్యక్షులుగాను, 2014లో వైసిపి అసెంబ్లీ యూత్ వింగ్ ఇన్‌ఛార్జిగా పనిచేశానని చెప్పారు. 2019లో మున్సిపల్ ఎన్నికలలో 27వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో కౌన్సిలర్‌గా గెలిచినట్లు తెలిపారు. ఇప్పటికే కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిలను, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలను పలుమార్లు కలిసినట్లు తెలిపారు. అధిష్టానం ఆదే శిస్తే రాజంపేట నుంచి పోటీ చేసి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-కలికిరి

పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎంఇఒ కరీముల్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో పదవ తరగతి పరీక్షలు మూడు పరీక్ష కేంద్రాలలో సోమవారం నుంచి ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాల కలికిరిలో 260 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కలికిరిలో 260 మంది విద్యార్థులు, జడ్‌పి ఉన్నత పాఠశాల మహల్ తెలుగులో 160 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. బాలికల హైస్కూల్ చీఫ్‌గా ఎం.శారద, డిఒగా సుబ్రహ్మణ్యం, జడ్‌పి హైస్కూల్‌కు చీఫ్‌గా ఎన్ జయమ్మ, డిఒగా ఎన్ చంద్ర రాయులు, మహల్ జడ్‌పి హైస్కూల్ చీఫ్‌గా ఎం.చంగల్ రాయుడు, డిఒగా పి.వెంకటరమణ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

బాధితులకు నగదును అందిస్తున్న వరలక్ష్మీ

మండలంలో మంగళంపల్లి దళితవాడకు చెందిన కోనేటి శాంతి కుమారుడు నిఖిల్ ఐదు సంవత్సరాల నుంచి అనారోగ్యంతో బాధప డుతున్నాడు. ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న విష యాన్ని గుర్తించిన ముక్కా రూపానందరెడ్డి ఫౌం డేషన్ అధినేత ముక్కా రూపా నందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలో నిరుపేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్య క్రమాలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జ్యోతి, లక్ష్మీదేవి, రమాదేవి, వెంకటయ్య, కార్తీక్ పాల్గొన్నారు.